**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.14-12-2017.**

# పోలీస్ కానిస్టేబుల్ విదులకు ఆటంకం కలిగించిన నిందితులకు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో 2017వ సంవత్సరంలో **క్రైం.నెం.216/2017 సెక్షన్ 353 రెడ్ విత్ 34 ఐ.పి.సి** కేసులో నిందితులైన 1) అక్షంతల సునీల్ (26), 2) చోప్పవరపు సురేష్ (30)కు ఈ రోజు అనగా ది.14.12.2017న మొదటి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు వారు నిందితులకు రూ.4,000 జరిమానా విదించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. విజయవాడ, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ నందు బీట్ నెంబర్-5 నందు విధులు నిర్వహిస్తున్న బి.రాధాకృష్ణ పి.సి 511, బి.సుబ్బారావు హెచ్.జి.300లు ది.25.03.2017వ తేది సాయంత్రం కృష్ణలంక బాలాజీనగర్ రెండవ లైనులో సుమారు 20.00 గంటలకు ఇద్దరు అనుమానస్పాదంగా తిరుగుతుండగా వారిద్దరిని అపి ప్రశ్నించగా వారు ఇద్దరు బీట్ డ్యూటీలో ఉన్న వారిని మాఇల్లు ఇక్కడే అని డ్యూటిలో ఉన్న బీట్ సిబ్బందితో గొడవపడగా వెంటనే ఆ బీటు సిబ్బంది కంట్రోల్ రూమ్‌కు మ్యాన్‌ఫ్యాక్ ద్వారా సమాచారం ఇవ్వగా రక్షక్-6 సహకారంతో వారిద్దరిని కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి బీట్ కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ ఎస్ఐ శ్రీ బి.శ్రీనివాస్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తుచేసినారు.

దర్యాప్తులో భాగంగా నిందితులైన్ 1) అక్షంతల సునీల్ (26), 2) చోప్పవరపు సురేష్ (30)లు నేరం ఒప్పుకున్నందున, ఈ కేసులో సి.యమ్.ఎస్ సహకారంతో, ముద్దాయిలను విచరించి నేరం ఋజువైనందున, మొదటి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ రమేష్ బాబు గారు ఈ రోజు అనగా ది.14.12.2017న నిందితులకు రూ.4,000 జరిమానా విదించడం జరిగింది.

---xx---